విశాలాంధ్ర కృష్ణా జిల్లా

జగన్ పెట్టే ప్రతి స్కీం ఒక స్కామ్ : మండలి

విశాలాంధ్ర అవనిగడ్డ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెట్టే ప్రతి స్కీం ఒక స్కామేనని రాజ్యసభ సభ్యులు కనకమేడల రవీంద్రకుమార్ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ప్రముఖ అవినీతి రాజకీయ వేత్తగా అత్యంత ధనిక సి.ఎం జగన్‌మోహన్‌రెడ్డి అని జాతీయ మీడియా చెబుతున్న దశలో రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుపై బురద అంటించేందుకు అక్రమ కేసు పెట్టి అరెస్టు చేయించారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రాష్ట్ర ఆదాయం లో 60 శాతం ఎటుపోతుందో లెక్కలేదని, చివరికి చిన్నపిల్లలకు పెట్టె చిక్కిలో, పప్పుల్లో కూడా అవినీతి బయటపడిందన్నారు. చంద్రబాబు హయాంలో ఈ స్థాయిల్లో అప్పులు లేవని, జగన్‌పాలనలో చేసిన అప్పులు, అభివృద్ధి, ఆదాయం, సంక్షేమ పథకాలు, సంపద అభివృద్ధిపై శ్వేతపత్రం విడుదల చేయమంటే నేటికి చేయలేదన్నారు. లెక్కలు చెప్పమంటే రాష్ట్ర ఆర్థిక శాఖామంత్రి బుగ్గన్న రాజేంద్రనాథ్ రెడ్డి బూతులు తిడుతూ బుకాయిస్తున్నారన్నారు. రాష్ట్రంలో పోలీసు పాలన నడుస్తుందని ఈ పాలన పోయి ప్రభుత్వ పాలన రావాలంటే చంద్రబాబు అధికారంలోనికి రావాలన్నారు. అవినీతి అరాచక పాలనతో విసిగి పోయిన ప్రజలకు టిడిపి శ్రేణులు న్యాయకత్వం వహించి వచ్చే ఎన్నికల్లో టిడిపి, జనసేన సంయుక్త ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు కృత నిశ్చయంతో ప్రతి ఒక్కరూ పనిచేయాలని కనకమేడల పిలుపునిచ్చారు. ముందుగా ఈయన ప్రముఖ పుణ్యక్షేత్రంగా వీరాజిల్లుతున్న మోపిదేవి సుబ్రహ్మణేశ్వర స్వామి వారిని, అవనిగడ్డ గ్రామదేవత దివిసీమ కొంగుబంగారమై కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా వీరాజిల్లుతున్న లంకమ్మ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మండవ బాలవర్ధన్‌రావు, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు బచ్చు రఘునాథ్, విశ్వనాధుని మురళి, యలవర్తి చిన్న పాల్గొన్నారు.

సచివాలయం ప్రారంభించిన ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని మోపర్రు గ్రామంలో గ్రామ సచివాలయాన్ని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ మంగళవారం సర్పంచ్ జూపల్లి రాజేశ్వరి అధ్యక్షతన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాటాడుతూ గ్రామ స్వరాజ్యం కొరకు గ్రామీణ ప్రాంతాన్ని అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సచివాలయం నుండి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడానికి శ్రీకారం చుట్టారని అన్నారు. మండలంలో 9 సచివాలయాలు ఉండగా మొట్టమొదటిగా మోపర్రులో ప్రారంభించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, వైసిపి సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు, ఎంపీటీసీ మద్దాల జ్యోతి, తహసిల్దార్ వి నాగభూషణం, ఏవో ఎం వి రమణ రావు, అన్ని శాఖల అధికారులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

'సైకో పోవాలి' కరపత్రాలు దగ్ధం

విశాలాంధ్ర -కూచిపూడి : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధిష్టాన వర్గం ఆదేశాలు మేరకు సోమవారం రాత్రిమొవ్వ మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మొవ్వ ఎన్టీఆర్ విగ్రహం వద్ద"సైకో పోవాలి"కరపత్రాలను దగ్ధం చేసే నిరసన కార్యక్రమం తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వీరంకితులసీదాస్, పార్టీ నాయకులుతాతినేని పూర్ణచంద్రరావు, మండవబుజ్జి కోటేశ్వరరావు, మండవ వెంకటేశ్వరరావు, పొట్లూరి బ్రహ్మేశ్వరరావు, మండవ పిచ్చేశ్వరరావు, పోతార్లంక సుబ్రహ్మణ్యం, నాగరాజు, ఉప్పల బసవరావు తదితరులు అధిక సంఖ్యలోపాల్గొని మంటలలో పత్రాలను తగలబెట్టారు

ముగిసిన దసరా నవరాత్రులు

విశాలాంధ్ర-కూచిపూడి : గ్రామాలలో ఈ నెల 15వ తేదీ నుంచి ప్రారంభమైన శరన్నవ రాత్రి మహోత్సవాలు మంగళవారంతో ముగిశాయి. కూచిపూడిలో నాట్యాచార్యుల ఇలవేల్పైన శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో అమ్మవారికి విశేషాలంకారంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తల మండలి పర్యవేక్షించారు. సోమవారం రాత్రి సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం సమీపంలో గల జమ్మి చెట్టు వద్ద శమీ పూజ నిర్వహించారు. పోలీస్ స్టేషన్లో ఎస్సై డి సందీప్ ఆయుధ పూజ నిర్వహించారు. మంగళవారం కూచిపూడి లోశ్రీ దాసాంజనేయ స్వామికి వల్లీదళ సహస్రనామార్చనలు నిర్వహించారు. అలాగే మండలంలోని మొవ్వ, పెదపూడి, కోసూరు, కాజ, నిడుమోలు, చినముత్తేవి అయ్యంకి, యద్దనపూడి, మొవ్వపాలెం, వేములమడ, తదితర ప్రాంతాలలో గల దేవాలయాలలో, పలు పందిళ్ళలో నవరాత్రి మహోత్సవాలు ముగిశాయి.

వేంకటేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ మాగంటి సుబ్రహ్మణ్యం మృతి

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట : మాగంటి సుబ్రహ్మణ్యం శివైక్యం విజయవాడ నగర ప్రముఖులు, విప్రశ్రేష్ఠులు, వేదాభిమాని, ధార్మికుడు, కంచి కామ కోరి పీఠం అనుయాయులు, ప్రముఖ వ్యాపారవేత్త, లబ్బీపేట వేంకటేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్ మాగంటి సుబ్రహ్మణ్యం (89) వయోభారంతో విజయవాడ లబ్బీపేటలోని వారి స్వగృహంలో సోమవారం సాయంత్రం శివైక్యంచెందారు. సుబ్రహ్మణ్యం 1934లో జన్మించారు. 1954వ సంవత్సరం నుండి విజయవాడ ఆటోమొబైల్ వ్యాపార రంగంలో తనకంటూ ఒక ప్రత్యేక ముద్రను ఏర్పాటుచేసుకున్నారు. వారికి భార్య, కుమారులు, కుమార్తె వున్నారు. సుబ్రహ్మణ్యం పార్థీవ దేహాన్ని నగర సెంట్రల్ శాసన సభ్యులు మల్లాది విష్ణు, నగర మాజీమేయర్ జంద్యాల శంకర్, మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎల్.వి.సుబ్రహ్మణ్యం, తొండెపు హనుమంతరావు ఇతర నగర ప్రముఖులు సందర్శించి నివాళులు అర్పించారు.

గుడివాకకు పరామర్శ

విశాలాంధ్ర-అవనిగడ్డ : మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబును మంగళవారం పలువురు పరామర్శించారు. శేషుబాబు స్వగృహం వద్ద గల పార్టీ కార్యాలయంలో చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, చల్లపల్లి మండల ప్రజాపరిషత్ ఉపాధ్యక్షులు మోర్ల రాంబాబు, చల్లపల్లి మండల తెలుగు యువత అధ్యక్షులు, రావి చిట్టిబాబు, సీనియర్ నాయకులు సజ్జా చలపతిరావు లతో పాటు పలువురు టిడిపి నేతలు పరామర్శించిన వారిలో ఉన్నారు.

30 నుంచి నైపుణ్య కోర్సుల శిక్షణ

విశాలాంధ్ర-పెడన : పెడన పట్టణంలో బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్కిల్ హబ్ లో ఈనెల 30 నుంచి కొత్త బ్యాచ్ లకు నైపుణ్య కోర్సుల శిక్షణ ప్రారంభించనున్నట్లు సమన్వయకర్త వంగా. బాబు ఒక ప్రకటనలో తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఆప్టికల్ ఫైబర్ టెక్నీషియన్ కోర్సుల్లో శిక్షణ ఇస్తామని వివరించారు. ఒక్కొక్క కోర్సు మూడు నెలల కాల పరిమితి ఉంటుందని వివరించారు ఇతర వివరాలకు ఫోన్ నంబర్ లో 9440444033 సంప్రదించాలన్నారు.

దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు

బాధితురాలిని పరామర్శిస్తున్న ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్‌నాయక్

విశాలాంధ్ర-మచిలీపట్నం : మోపిదేవి మండలం, కే.కొత్తపాలెం గ్రామానికి చెందిన గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన వ్యక్తులపై రాష్ట్ర ఎస్టి కమిషన్ చట్టపరమైన చర్యలు తీసుకుని శిక్షిస్తుందని ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఇటీవల మోపిదేవి మండలం, కే.కొత్తపాలెం గ్రామంలో భూస్వామి మత్తి రాజచంద్ అనే వ్యక్తి ఇతరులతో కలిసి యానాది సామాజిక వర్గానికి చెందిన ముగ్గురు గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన ఘటనలో మచిలీపట్నంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత మహిళలను రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ తో కలిసి బాధితులను పరామర్శించారు. దాడి ఘటన వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని బాధితులకు ధైర్యం చెప్పారు. రూ.50 వేల తక్షణ పరిహారం మంజూరు ఉత్తర్వులను బాధితురాలు దుర్గాకు అందజేశారు. అనంతరం ఆయన ఆసుపత్రి ఆవరణలో మీడియాతో మాట్లాడుతూ అభం శుభం తెలియని గిరిజన మహిళలపై జరిగిన దాడి హేయమైన చర్య అని, దీనిని రాష్ట్ర ఎస్టీ కమిషన్ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. బాధిత ముగ్గురు మహిళలలో ఒకరైన రాచూరి దుర్గా అనే బాలికను ఇంటికి తీసుకువెళ్లి కులం మతం పేరుతో దాడికి పాల్పడటం ఏ సభ్య సమాజం స్వాగతించదని, ఆమెకు చికిత్స అనంతరం ప్రభుత్వం తరఫున అవుట్ సోర్సింగ్ ఉద్యోగం కల్పిస్తుందన్నారు. దీనితో పాటు రాచూరి దుర్గా, కోనేటి పద్మ, తుమ్మా రమణ ముగ్గురు మహిళలకు స్థిరనివాసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని హామీ ఇచ్చారు. దాడిలో గాయపడిన మహిళలకు ఒక్కొక్కరికి రూ.2 లక్షలు చొప్పున పరిహారం జిల్లా కలెక్టర్ ద్వారా అందించనున్నామని, ప్రస్తుతం ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున తక్షణ సాయం అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఎస్టీ కమిషన్ ఏర్పాటు చేసిందని, 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో ఏ ప్రభుత్వాలు చేయని సాహసోపేత నిర్ణయం ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి తీసుకున్నా రని, వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ గిరిజన ముగ్గురు మహిళలపై దాడికి పాల్పడిన బాధ్యులపై తగిన చర్య తీసుకుని బాధితులకు తగిన న్యాయం చేయనున్నట్లు ఆయన తెలిపారు. బాధితులకు న్యాయం చేయడంలో అలసత్వం ప్రదర్శించడంతో పాటు వారిపై దాడి చేసిన స్థానిక ఎస్సై, మహిళా కానిస్టేబుల్ పై తక్షణమే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని ఈ సందర్భంగా ఆయన కోరారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ కూలికి వచ్చిన గిరిజన మహిళలపై దాడికి పాల్పడిన భూ యజమాని రాజ చంద్, అతని సోదరి రాధిక, సచివాలయ మహిళా కానిస్టేబుల్, స్థానిక ఎస్సై పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరారు. ఎస్సీ ఎస్టీలపై దాడులకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించేది లేదని, అట్టివారిని చట్ట ప్రకారం ప్రభుత్వం చర్యలు తీసుకొని శిక్షిస్తుందన్నారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, రాష్ట్ర క్రిస్టియన్ కార్పొరేషన్ డైరెక్టర్ జక్కుల ఆనందబాబు, జిల్లా యానాది సంఘాల అధ్యక్షులు శ్రీనివాసరావు, వివిధ గిరిజన దళిత సంఘాల నాయకులు తదితరులు రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్, సభ్యుల వెంట ఉన్నారు.

దళితులపై దాడి-ముగ్గురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దళితులపై జరిగిన దాడిలో ముగ్గురు మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. పోలీస్ సబ్ డివిజన్ పరిధిలోని మోపిదేవి మండలం కే.కొత్తపాలెం ఈ నెల 21వ తేదీన మత్తి రాజాచంద్ గృహంలో బంగారపు వస్తువులు దొంగిలించారనే నెపంతో రాచూరి దుర్గాదేవి అలియాస్ దుర్గ ఆమె పిన్ని కోనేటి పద్మ,యానిది కులానికి చెందిన వీరితో పాటు మరో మహిళను, అదే గ్రామానికి చెందిన మత్తి రాజాచంద్ అతను మరియు అతనికి సంబంధించిన మనుషులతో కర్రలతో కొట్టి, కులం పేరుతో తిట్టి శారీరకంగా గాయపరచినందుకు ఇరువురు మహిళలు 22 వ తేది రాత్రి వారికి తగిలిన గాయాలకు వైద్యం

చికిత్సపొందుతున్న దుర్గాదేవి

చేయించుకునేందుకు అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలకు రావడంతో పోలీసులకు అందిన సమాచారం మేరకు చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో మత్తి రాజా మరియు అతనికి సంబంధించిన వారిపై చట్ట ప్రకారం ఎస్సీ, ఎస్టీయాక్ట్ మరియు పలు ఐ.పి.ఎస్ సెక్షన్ల క్రింద పోలీస్ స్టేషన్‌లో 23వ తేది సోమవారం కేసు నమోదు చేశారు. అవనిగడ్డ డీఎస్పీ మురళీధర్ కేసు దర్యాప్తు చేసి, దర్యాప్తులో భాగంగా నిందితుడు మత్తి వెంకట రాజా చంద్‌ను అదుపులోనికి తీసుకున్నట్లు తెలిపారు. పూర్తిగా కేసుపై విచారణ చేసి సంబంధించిన వ్యక్తులను అరెస్టు చేసి న్యాయస్థానం ముందు ప్రవేశ పెట్టడం జరుగుతుందని డీఎస్పీ చెప్పారు. ఎస్పీ పి జాషువా కేసును స్వయంగా పర్యవేక్షిస్తూ పలు సూచనలు చేస్తున్నారని ఈ కేసులో గాయపడిన వారి కుటుంబ సభ్యులకు పోలీసు వారు పూర్తి రక్షణ కల్పిస్తారన్నారు. అవనిగడ్డ ప్రభుత్వ వైద్యశాలలో ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మచిలీపట్నం తరలించినట్లు పోలీసులు తెలిపారు.

బొలెరోను ఢీకొన్న స్కూటీ-యువతి మృతి

విశాలాంధ్ర-విజయవాడ : స్థానిక బైపాస్ రోడ్డులో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో షేక్ రఫియా (22) అనే యువతి ప్రాణాలు కోల్పోయింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం విజయవాడ నుండి ఏలూరు వైపు వెళ్లే రోడ్డుపై నిర్లక్ష్యంగా రోడ్డుపై పార్క్ చేసిన బొలెరో వాహనాన్ని స్కూటీపై వెళ్తున్న మృతురాలు వెనుక వైపు ఢీ కొట్టింది. తీవ్రగాయాలు అయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయింది. పోలీసులు మృతదేహాన్ని గన్నవరం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

28న ఉంగుటూరు నియోజకవర్గ టిడిపి సభ

విశాలాంధ్ర- ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నారాయణపురంలో ఈనెల 28వ తేదీ సాయంత్రం 3 గంటలకు జరిగే నియోజకవర్గ స్థాయి టిడిపి సభ ఏర్పాటు పనులను ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు మంగళవారం పరిశీలించారు. ఈ సభకు ఉంగుటూరు నియోజవర్గంలో ఉంగుటూరు, భీమడోలు, గణపవరం,నిడమర్రు మండలాల నుండి టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో త్వరలో వచ్చి విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలకు తో పార్టీ విజయం కోసం చర్చించారు. కార్యక్రమంలో నల్ల ఆనందకుమార్, కరణం పెద్దిరాజు, గురివెల్లి రాజారావు, దిడ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ అభివృద్ధికి ఎమ్మెల్యే వంశీ రూ.5 లక్షలు విరాళం

విశాలాంధ్ర-హనుమాన్‌జంక్షన్ : కృష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గం బాపులపాడు గ్రామంలో ఆర్యవైశ్య సంఘం నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్యవైశ్య సేవా ట్రస్టుకు స్థానిక ఎమ్మెల్యే వల్లభనేని వంశీ రూ.5లక్షలు విరాళం అందజేశారు. ఆర్యవైశ్య మహా సభ ఈసీ మెంబర్ పైడి సుధాకర్ ఆధ్వర్యంలోజరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సేవా ట్రస్ట్ అభివృద్ధి కి సొంత నిధుల నుంచి ఐదు లక్షల రూపాయలు ఎమ్మెల్యే వంశీ విరాళం ప్రకటించారు. అనంతరం బాపులపాడు గ్రామంలోని హిందూ స్మశానం వాటిక వద్ద నూతనంగా నిర్మించిన షెడ్, వైకుంఠ రథం, ఫ్రిజర్ బాక్సులను ఎమ్మెల్యే వంశీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపులపాడు మండల వైసీపీ అధ్యక్షుడు నక్క గాంధీ, ఎంపీపీ యరగొర్ల నగేష్, బాపులపాడు గ్రామ సర్పంచ్ కమలాకిరణ్, బాపులపాడు ఎంపీటీసీ కొనకళ్ళ వెంకటేశ్వరరావు, బాపులపాడు పీఏసీఎస్ అధ్యక్షుడు దయాల విజయ నాయుడు, ఆర్యవైశ్య మహాసభ ఈసీ నెంబర్ పైడి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రాకార మండపానికి భూమి పూజ

విశాలాంధ్ర-కలిదిండి: కలిదిండి శివారు భోగేశ్వర లంకలో కొలువై ఉన్న శ్రీ పార్వతీ సమేత పాతాళ భోగేశ్వర స్వామి ఆలయంలో ప్రాకార మండప నిర్మాణానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు దంపతులు సోమవారం భూమి పూజ చేశారు. ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాస రావు, ఆలయ ధర్మకర్తలు మండలి సభ్యులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. భోగేశ్వర స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. భూమి పూజ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాకారం మండపం నిర్మాణం చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీలు కనకదుర్గారాణి, నాగలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ ఐనాల. బ్రహ్మాజీ, వైస్ చైర్మన్ పాము రవికుమార్, సర్పంచి మసిముక్కుల మారుతి ప్రసన్న, ఎంపీటీసీ నీలి సుమన్, ఆలయ చైర్మన్ అడవి వెంకట గంగాధర్ శర్మ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీతోనే సుపరిపాలన

విశాలాంధ్ర-కొయ్యలగూడెం : రాష్ట్రంలో తెదేపా ప్రభుత్వంతోనే సుపరిపాలన సాధ్యం అని టిడిపి కొయ్యలగూడెం పట్టణ అధ్యక్షుడు జేష్ట రామకృష్ణారావు పేర్కొన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెదేపా రాష్ట్ర పిలుపు మేరకు సైకోపావాలి పత్రాలను తగలబెట్టారు. ఈ సందర్భంగా రామకృష్ణారావు మాట్లాడుతూ వైయస్సార్ ప్రభు త్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని అనేకమైన దాడులు కొనసాగుతున్నాయని, భారతదేశంలోని రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని జగన్ తయారు చేశారని, రాష్ట్ర అభివృద్ధిలో వైసిపి ప్రభుత్వం విఫలం చెందిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంట్ తెలుగు మహిళా అధ్యక్షురాలు చింతల వెంకటరమణ, బెల్లాన శ్రీనివాస్, సంకు కృష్ణ, షేక్ బాషా, కొడెల్లి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 89 లక్షలతో అభివృద్ధి పనులు

విశాలాంధ్ర -కైకలూరు : గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం ముందుకు తీసుకు వచ్చి ఈ రోజు ఒకే చోట తామర కొల్లులో గ్రామ సచివాల యం, రైతు భరోసా కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రాలను నెలకొల్పి ఏ సమయంలో నైనా ఎటువంటి సమస్య వచ్చిన ఆ గ్రామంలోనే పరిష్కారం అయ్యే విధంగా వ్యవస్థలను అభివృద్ధి పరిచి సేవలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డికే దక్కుతుందని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. కైకలూరు మండలం తామరకొల్లు గ్రామ సచివాలయ పరిధిలో రూ.89 లక్షల నిధులతో మంజూరై నిర్మాణం పూర్తి చేసుకున్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, గ్రామ ఆరోగ్య కేంద్రాల భవనాలకు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి శిలాఫలకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ భట్రాజు శివాజీ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తక్షణమే సాగునీరు విడుదల చేయాలి : రావి

విశాలాంధ్ర-గుడివాడ : పొట్టదశలో ఉన్న వరి పైరును కాపాడాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు. మంగళవారం గుడ్లవల్లేరు మండలంలో పలు గ్రామాల్లో రావి రైతులతో కలసి పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న నీటిఎద్దడి ఉన్న వడ్లమన్నాడు గ్రామ శివారు రెడ్డిపాలెంలో, కొంకేపూడి ఛానల్ కింద చాలా గ్రామాల్లో నీటి ఎద్దడి ఉందన్నారు. తక్షణమే నీరు విడుదల చేసి పొట్ట దశలో ఉన్న వరి పైరును కాపాడాలని ఫోనులో అధికారులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పెన్నేరు రమేష్‌బాబు, బెల్లంకొండ ఏడుకొండలు, బెల్లంకొండ బసవయ్య, పామర్తి సత్తిబాబు, బెల్లంకొండ మాంకాలరావు, యార్లగడ్డ రామలింగయ్య, పామర్తి సాయిబాబు, పామర్తి సూరిబాబు,లుక్కా పోతురాజు, బెల్లంకొండ లక్షణ, బత్తిన సుబ్బారావు, పామర్తి వెంకటేశ్వరావు, పామర్తి కన్యభాస్కరావు, మన్నెం నరసింహరావు, కాగిత సారధి, పండేకోటి నాగులు, సత్తార్. యార్లగడ్డ వీరాస్వామి, ఆరేపల్లి నాగేశ్వరరావు, యార్లగడ్డ నాగబాబు, బెల్లంకొండ గోవిందరాజులు, ఈదా నాగేంద్రరావు, బెల్లంకొండ సహదేవరావు, అప్పినేడి సుబ్బారావు, ఫైజుల్లా తదితరులు పాల్గొన్నారు.

యువతి ఫిమేల్ వరల్డ్ షోరూం ప్రారంభం

విశాలాంధ్ర-మచిలీపట్నం : యువత కోసం నూతనంగా యువత ఫిమేల్ వరల్డ్ షో రూమ్ ప్రారంభించారని నిర్వాహకులు తెలిపారు. మంగళవారం షోరూం వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మచిలీపట్నం మున్సిపల్ కార్యాలయం పక్కన మచిలీపట్నంలో యువతుల కోసం ఈనెల 26వ తేదీ ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ప్రారంభం కాబోతున్న ప్రత్యేకంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన నూతన క్లాత్ షోరూం మన మచిలీపట్నం శాసనసభ్యులు మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)గారిచే ప్రారంభోత్సవం ప్రముఖనటి, టీ .వి.యాంకర్ అనసూయ భరద్వాజ్ చే జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.

నేడు పిల్లలకు ఉచిత గుండె వైద్య శిబిరం

విశాలాంధ్ర -భీమవరం: పిల్లల గుండె సంబంధిత వ్యాధులకు ఉచిత వైద్య శిబిరం బుధవారం ఉదయం మేంటేవారి తోటలోని అల్లూరి సీతారామరాజు భగత్ సింగ్ వైద్య సహాయ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు వసుధ ఫౌండేషన్ కన్వీనర్ ఇందుకూరి ప్రసాదరాజు తెలిపారు. విజయవాడకు చెందిన పిల్లల గుండె వైద్య నిపుణులు డాక్టర్ కె.విక్రమ్ పిల్లలను పరిశీలించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. 15 ఏళ్లలోపు వయస్సు గల చిన్నారులకు మెడికల్ క్యాంపులో ఉచిత పరీక్షలు, చికిత్స కు వైద్య సహాయం అందిస్తారని తెలిపారు. వసుధ ఫౌండేషన్, హైదరాబాద్‌కు చెందిన ఎస్.ఎల్.జి. హాస్పిటల్స్, మానవతా తదితర స్వచ్ఛంద సంస్థలు వైద్య సహాయం అందిస్తాయని వైద్య శిబిరాన్ని భీమవరం, భీమవరం చుట్టు పక్కల ప్రాంతాల వారు వినియోగించుకోవాలని, మరిన్ని వివరాలకు 99490 93115, 9440859700, 6300180993, 9494338086 నంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

విద్యార్థులకు చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-తణుకు: వేల్పూరు గ్రామంలోని తెదేపా కార్యాలయంలో వేల్పూరు గ్రామ మాజీ సర్పంచ్ పెనుమర్తి వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో తణుకు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ చేతుల మీదుగా ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థినీ విద్యార్థులకు శ్రీవిద్యానిధి వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయంగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాధాకృష్ణ మాట్లాడుతూ శ్రీవిద్యానిధి వెల్ఫేర్ ట్రస్ట్ ద్వారా గత 8 సంవత్సరాలుగా పేద విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ ఫీజులు, కాలేజి ఫీజులకు సంబంధించి ఆర్థిక సహాయం అందించనున్నట్లు తెలిపారు. 2023-24 సంవత్సరానికి 16 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు రూ.1 లక్ష 60వేలు ఆర్థిక సహాయం అందించారన్నారు. ఈ కార్యక్రమంలో వేల్పూరు గ్రామం ఉప సర్పంచ్ గుణ్ణం రాజారావు,గుత్తిల రంగారావు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి ఆశీస్సులు అందరిపై ఉండాలి

విశాలాంధ్ర - ఉండి : వీర పేరంటాల అమ్మవారి ఆశీస్సులు అందరిపైనా ఉండాలని అక్రమ అరెస్టుపై రిమాండ్లో ఉన్న తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు వెంటనే విడుదల కావాలని ఉండి మండలం వెలివర్రు గ్రామదేవత అయిన శ్రీవీర పేరంటాల అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రుల సందర్భంగా ఉండి మాజీ ఎమ్మెల్యే వేటుకూరి వెంకట శివరామరాజు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ సాగి రాజు సాంబ శివరాజు, పొత్తూరు ఫణి రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించండి

విశాలాంధ్ర - ఉంగుటూరు: వచ్చే నెల ఒకటో తేదీ నుండి జరిగే భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయ వంతం చేయాలని ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజ నేయులు కోరారు. మంగళవారం ఉంగుటూరు మండలం నారాయణపురంలో మండల టీడీపీ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. ప్రతి ఇంటికి కార్యకర్తలు తిరిగి చంద్రబాబు అక్రమ అరెస్టును ప్రజలకు వివరించాలని గన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో ఉంగుటూరు మండల టీడీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు నేకూరి ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

రైతులకు నాణ్యమైన మందులు అందించాలి

విశాలాంధ్ర - కలిదిండి: రైతులకు నాణ్యమైన మందులు అందించిన నాడే తమ వ్యాపారం అభివృద్ధి జరుగుతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కలిదిండిలో కైకలూరు రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన ఏవన్ ఆక్వా రైతు బజార్‌కు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన మందులు అందించి రైతుల మన్ననలు పొందాలన్నారు. నాణ్యత గల మందులు అమ్మిన నాడే తమ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రొప్రైటర్ వి. పరుశురాం డిఎఆర్‌కు శాలువా కప్పి పూలమాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి బొర్రా .సత్యవతి, ఎంపీపీ చందన. ఉమామహేశ్వరరావు, వైస్ ఎంపీపీ నాగలక్ష్మి, సర్పంచి మసి ముక్కుల. మారుతి ప్రసన్న, అల్లూరి. మంగారావు, అనపర్తి. వడ్డికాసులు, కట్ట. వెంకట బాలాజీ, పడమటి. పాండు, కట్ట. నాగమల్లేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పోటెత్తిన జన సందోహం

- ఇంద్రకీలాద్రిపై భవానీల సందడి..
- శాస్త్రోక్తంగా పూర్ణాహుతి....
- కనుల పండుగగా తెప్పోత్సవం...
- నేటితో నవరాత్రి ఉత్సవాలు ముగింపు

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు నేటితో ముగిశాయి. తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం ఇంద్రకీలాద్రిపై కొలువై ఉన్న జగన్మాత దశ రూపాలలో భక్తులకు దర్శనమిచ్చింది. ముగింపు రోజు శాస్త్రోక్తంగా నిర్వహించే పూర్ణాహుతి కార్యక్రమం వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య

అత్యంత వైభవంగా నిర్వహించారు. పూర్ణాహుతి కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ, కమిషనర్ సత్యనారాయణ, కార్యనిర్వహణాధికారి కె. ఎస్. రామరావు దంపతులు, ధర్మకర్తల మండలి చైర్మన్ కర్నాటి రాంబాబు దంపతులు పాల్గొని జగన్మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చండీ హోమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమ ముగిసింది. ఈ సందర్భంగా మంత్రి కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ తొమ్మిది రోజులపాటు అత్యంత వైభవంగా నిర్వహించిన నవరాత్రి ఉత్సవాలలో ఎనిమిది నుంచి తొమ్మిది లక్షల మంది దర్శించుకున్నారని చెప్పారు. ఈ ఉత్సవాలు విజయవంతంగా నిర్వహించేందుకు శ్రమించిన ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు, నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, డిసిపి విశాల్ గున్ని, రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల నుంచి విధులు నిర్వహించేందుకు వచ్చిన వివిధ స్థాయిల ఉన్నతాధికారులకు, సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తరపున ధన్యవాదాలు తెలిపారు.

ఇంద్రకీలాద్రి పై భవనీల సందడి : నవరాత్రి ఉత్సవాల చివరి రోజు కావడంతో సాధారణ భక్తులతో పాటు భవాని మాలధారులు కూడా పెద్ద సంఖ్యలో జగన్మాతను దర్శించుకుని, మాల విసర్జన చేసేందుకు వస్తున్న భవాని మాలధారులు చేసిన జై భవాని, శరణుమాత నినాదాలతో ఇంద్రకీలాద్రి పులకించిపోయింది. పూర్ణాహుతి కార్యక్రమంలో వేద పండితులు దసరా పండుగ విశిష్టతను, జగన్మాత నవదుర్గ అవతారాల వెనుక ఉన్న పురాణ గాథలను వివరించారు. హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో దసరాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని పురాణాలు చెబుతున్నాయి. ఆశ్వయుజ మాసంలో ఈ పండుగను పది రోజులు జరుపుకుంటారు. చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా పండుగను విజయదశమి అని పిలుస్తారు. ముందు నవరాత్రుల దుర్గ పూజ ఉంటుంది. పురాణాల ప్రకారం ఆశ్వయుజ మాసం శుక్ల పక్షం దశమి రోజున రాముడు.... రావణునిపై విజయం సాధించాడని ఆధ్యాత్మిక వేత్తలు చెబుతున్నారు. అంతేకాకుండా పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను తిరిగి తీసిన రోజుగా కూడా చెబుతుంటారు. దసరా పండుగ రోజుల్లో రావణ వధ, జమ్మిచెట్టుకు పూజా చేయటం ఆచారంగా ఉంది. జగన్మాత దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసునితో 9 రాత్రులు యుద్ధము చేసి అతనిని వధించి విజయాన్ని పొందిన సందర్భమున 10వ రోజు ప్రజలంతా సంతోషముతో పండగ జరుపుకుంటారు. బ్రహ్మదేవుని వరాల వలన వరగర్వితుడైన మహిషాసురుడు దేవతలతో ఘోరమైన యుద్ధమి చేసి వారిని ఓడించి ఇంద్రపదవి చేపట్టాడని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొర పెట్టుకొనగా మహిషునిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజముగా మారింది. త్రిమూర్తుల తేజము కేంద్రీకృతమై ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజము ముఖముగా, విష్ణు తేజము బాహువులుగా, బ్రహ్మ తేజము పాదాలుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ... దుర్గాదేవి 18 బాహువులను కలిగి ఉంది. ఆమెకు శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, హిమవంతుడు కమండలము, సింహమును వాహనంగాను ఇచ్చారని దేవీ భాగవతంలో ఉందని ఆధ్యాత్మిక వేత్తలు పలు వేదికలపై ప్రసంగించారు. ఇలా సర్వదేవతల ఆయుధాలను సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన యుద్ధాన్ని చేసింది. మహిషాసురుని తరపున యుద్ధానికి వచ్చిన ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత దుర్గాదేవి ... మహిషాసురునితో తలపడినదట. ఈ యుద్ధములో ఆ దేవి వాహనమైన సింహమూ శత్రువులను చీల్చి చెండాడిందనీ... దేవితో తలపడిన అసురుడు మహిషిరూపము, సింహరూపము,మానవరూపముతో భీకరముగా పోరి చివరకు తిరిగి మహిషి రూపములో దేవిచేతిలో హతుడైనాడు. ఈ విధంగా అప్పటి నుండి మహిషుని సంహరించిన రోజును దసరా పర్వదినంగా పిలుస్తున్నారు. అదే విజయదశమిగా ప్రసిద్ధి చెందింది.

కనుల పండుగగా తెప్పోత్సవం: ఉత్సవాలలో భాగంగా శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్లు నది విహారం చేసే తెప్పోత్సవం కనుల పండువగా జరిగింది. సువర్ణ కాంతుల విద్యుత్ దీపాలంకరణ. బాణాసంచా వెలుగులు.. రంగురంగుల రాయంచ రథంపై పరమేశ్వరుడు పక్కనే సిగ్గులొలుకుతూ కూర్చున్న దుర్గమ్మ తో కలసి కృష్ణమ్మ అలలదారుల్లో హంస వాహనంపై మెల్లమెల్లగా ముందుకు సాగుతున్న అద్భుత దృశ్యాన్ని తనివితీరా చూసి భక్తులు తన్మయత్వం చెందారు. ఆకాశాన వెన్నెల వెలుగులు.. తీరాన భక్తకోటి పరవశ కెరటాల నడుమ శ్రీ గంగా పార్వతీ సమేత మల్లేశ్వర స్వామి వారు హంస వాహనంపై కృష్ణమ్మ వడిలో విహరించారు. మంగళ వాయిద్యాలు వేదమంత్రాలు సాంస్కృతిక కళా ప్రదర్శనలు భక్తకోటి జయ జయ ధ్వానాలు వెంటరాగా స్వామివారి అమ్మవారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూజల అనంతరం కృష్ణానదిలో హంస వాహనంపై ఊరేగించారు. శరన్నవరాత్రి ఉత్సవాల ముగింపు అనంతరం సోమవారం సంధ్య సమయాన త్రిలోకసంచారిని త్రిశక్తి రూపిని అయిన కనకదుర్గమ్మ వారు శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారితో కలిసి విహరించిన తీరు నదీ తీరాన దేదీప్యమానంగా వెలుగొందుతూ కనిపించింది. జై భవాని జై జై భవాని అంటూ భక్తులు ఒకవైపు జేజేలు పలుకుతుండగా అంబరం అంటే రీతిలో సంబరమై తెప్పోత్సవం కృష్ణమ్మ మురిసిపోయేలా కొనసాగింది. ప్రకాశం బ్యారేజీ వద్ద నిర్వహించిన తపోసవ కార్యక్రమానికి వేల సంఖ్యలో భక్తులు ప్రత్యక్షంగా వీక్షించారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

మద్దినేని కుటుంబానికి ఎమ్మెల్సీ పరామర్శ

విశాలాంధ్ర-కంచికచర్ల: కంచికచర్ల మండలంలోని యస్. అమరవరం గ్రామంలో మద్దినేని సాంబశివరావు మృతి చెందడంతో మంగళవారం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు అర్పించిన శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

మనం చేద్దాం జగనాసర దహనం

విశాలాంధ్ర-నందిగామ: తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకునందిగామ మండలంలో పెద్దవరం చెరుకుంపాలెం గొల్లమూడి కొండూరు జొన్నలగడ్డ పలు గ్రామాలలో మనం చేద్దాం జగనాసుర దహన కార్యక్రమం జరిగింది, టీడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టులను నిరసిస్తూ పల్లె పల్లెల్లో టీడిపి నాయకులు కార్యకర్తలు సైకో జగనాసురుడి పీడ పోవాలని నినాదిస్తూ సైకో పోవాలని ముద్రించిన కాగితాలు కార్డ్స్ లను దహనం చేశారు, ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాలటిడిపి నాయకులు తోట నాగమల్లేశ్వరరావు, వీరంకి వీరాస్వామి, గాడి పత్తి శ్రీనివాసరావు, బత్తిన రవి మన్నే కళావతి, ఇంటూరి సీతయ్య, వేల్పుల బిక్షాలు, ఉప్పుకుందూరు గురు ప్రసాద్, షేక్ షాబ్జాన్, వడ్డెల్లి సాంబశివరావు ఆయా గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు,

నగరంలో జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ లబ్బీపేట: రాష్ట్రంలో ధృతరాష్ట్రుడి పాలన అంతం చేసేందుకు జనసేన-టిడిపి నాయకులు,కార్యకర్తలు కలిసి అడుగులు వేస్తారని జనసేన రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు తెలిపారు. పవన్ కళ్యాణ్,లోకేష్ భేటీలో తీసుకునే నిర్ణయం బట్టి కార్యాచరణ ఉంటుందన్నారు. బందరు రోడ్డులోని లబ్బీపేట వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జనసేన పార్టీ కార్యాలయం జనసేన పార్టీ వీర మహిళలచే ప్రారంభోత్సవం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా హిందూ,ముస్లిం, క్రిస్టియన్ వేద పండితులచే ఆశీర్వచనాలు తీసుకున్న అమ్మిశెట్టి వాసు ఈ సందర్భంగా అమ్మిశెట్టి వాసు మాట్లాడుతూ విజయవాడ ప్రజలకి అండగా ఉండటానికి ఆఫీస్ ఓపెన్ చేశామని తెలిపారు. జగన్ వైఫల్యాలను ను ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని దీనిపై జనసేన-టిడిపి పార్టీల పోరాటాలు కొనసాగుతాయన్నారు. రాక్షస సంహారం కోసం దేవతలందరూ కలిశారని రాష్ట్ర హితం కోసం వైసీపీని సాగనంపాలని పిలుపునిచ్చారు. తల్లిని తిట్టినోళ్లకి, తండ్రిని చంపారు అన్నోళ్లకే జగన్ పదవులు ఇచ్చారని, వాళ్లకు మమ్మల్ని విమర్శించే హక్కు లేదన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నగర అధ్యక్షుడు పోతిన మహేష్, ఉమ్మడి కృష్ణ జిల్లా అధ్యక్షుడు బండ్రెడ్డి రాము, మైలవరం ఇంచార్జ్ అక్కల గాంధీ, బందరు ఇంచార్జ్ బండ్రెడ్డి రామ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్ తూర్పు నియోజకవర్గ, సెంట్రల్ నియోజకవర్గ, పశ్చిమ నియోజకవర్గ డివిజన్ అధ్యక్షులు,కార్యదర్శులు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

అమరావతి సాధించే వరకూ పోరాటం

విశాలాంధ్ర-తుళ్లూరు: అమరావతి సాధించే వరకు పోరాటం ఆగదని అమరా వతి మహిళలు, రైతులు స్పష్టం చేశారు. ఏకైక రాజ ధానిగా అమరావతి ఉండా లని రైతులు చేస్తున్న ఉద్యమం 1407వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా మహిళలు, రైతులు మాట్లాడుతూ.. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయకుండా, అభివృద్ధి పథంలో నడిపిన వ్యక్తిని జైలు పాలు చేశారని మండిపడ్డారు. సీఎం జగన్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

బాలాజీ హాస్పిటల్స్ & డయాబెటిక్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): స్థానిక భవానిపురం స్వాతి థియేటర్ రోడ్డులో నూతనంగా నిర్మించిన భవనంలో బాలాజీ హాస్పిటల్స్ అండ్ డయాబెటిస్ సెంటర్ సోమవారం ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ,విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఈ హాస్పిటల్ ను ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. హాస్పిటల్ నిర్వాహకులు, ప్రముఖ డయాబెటిక్ వైద్యులు డాక్టర్ ఆర్ ఎల్ వి. ఫణికుమార్, డాక్టర్ డి. అనూష మాట్లాడుతూ గతంలో కన్నా మరిన్ని ఎక్కువ వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతో ఈ నూతన భవనంలోకి హాస్పిటల్ ను మార్చడం జరిగిందన్నారు. అత్యాధునిక ల్యాబ్ సౌకర్యంతో సుశిక్షితులైన వైద్య సిబ్బందితో 50 పడకలతో హాస్పిటల్ ను తీర్చిదిద్దడం జరిగిందన్నారు. అతి తక్కువ ధరతో కంప్లీట్ హెల్త్ చెకప్ సేవలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు. త్వరలోనే 24 గంటల వైద్య సేవలను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. కాగా ప్రారంభోత్సవంలో పలువురు డాక్టర్లు, కార్పొరేటర్లు పాల్గొని అభినందనలు తెలిపారు.

యువతకు ఇష్టమైన రవాణా మార్గంగా

'వందే భారత్ ఎక్స్‌ప్రెస్'

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : యువతకు ఇష్టమైన రవాణా మార్గంగా మారిన వందే భారత్ ఎక్స్‌ప్రెస్,దక్షిణ మధ్య రైల్వే పరిధిలో వందే భారత్ రైళ్లలో 56% మంది ప్రయాణికులు యువకులు-శ్రామిక వర్గాలకు చెందిన వారు ప్రయాణం చేస్తున్నారు. రైల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ఆధునీకరణ-సాంకేతిక పురోగతికి ఒక దీపస్తంభంగా నిలుస్తుంది. ఈ రైలు ఆధునిక డిజైన్, అగ్రశ్రేణి సౌకర్యాలు,సమర్థవంతమైన సేవతో, వందే భారత్ ఎక్స్‌ప్రెస్

భారతదేశంలో రైలు ప్రయాణాన్ని కొనసాగిస్తుంది.అత్యుత్తమ ఇన్-క్లాస్ సౌకర్యాలతో నిండిన సౌకర్యవంతమైన రైలు ప్రయాణ అనుభవానికి ప్రసిద్ధి చెందిన వందే భారత్ రైళ్లు యువత,శ్రామిక వర్గంలో ఇష్టపడే రవాణా మార్గంగా మారింది.ప్రస్తుతం సికింద్రాబాద్-విశాఖపట్నంతో సహా దక్షిణ మధ్య రైల్వే అధికార పరిధిలో ప్రారంభమవుతున్నాయి.సికింద్రాబాద్ - తిరుపతి,తిరుపతి -సికింద్రాబాద్,కాచిగూడ - యశ్వంతపూర్ (హైదరాబాద్ -బెంగళూరు),విజయవాడ-ఎంజీఆర్ చెన్నై సెంట్రల్. ఈ రైళ్లు 100% కంటే ఎక్కువ ప్రోత్సాహంతో విజయవంతంగా నడుస్తున్నాయి.దక్షిణ మధ్య రైల్వేలో బయలుదేరిన వందేభారత్ రైళ్లలో ప్రయాణిస్తున్న ప్రయాణీకుల ఇటీవలి డేటా ప్రకారం సగటున 29.08% మంది ప్రయాణికులు 25-34 సంవత్సరాల మధ్య వయస్సు గల యువకులు.అదేవిధంగా 35-49 సంవత్సరాల మధ్య వయస్సు పరిధిలో, సగటున 26.85% మంది ప్రయాణికులు ఇతర రవాణా మార్గాల కంటే వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణించేందుకు ఇష్టపడుతున్నారు.దీని ప్రకారం దక్షిణ మధ్య రైల్వే పరిధిలో వందే భారత్ రైళ్లలో మొత్తం 56% మంది ప్రయాణికులు యువకులు,శ్రామిక వర్గాలకు చెందినవారు.వందే భారత్‌లో ప్రయాణించే ఇతర వయసుల ప్రయాణికులతో పోలిస్తే ఈ వయస్సు వారు ప్రయాణించే శాఖ అత్యధికంగా వుంది తెలుగు రాష్ట్రాల్లోని సీనియర్ సిటిజన్లు కూడా వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌కు దాని సౌలభ్యం,వేగం కోసం తమ ఇష్టాన్ని చూపించారు. డేటా ప్రకారం అన్ని ప్రయాణీకులలో సగటున 11.81 % ప్రయాణీకులు 60ం వయస్సు గల వర్గానికి చెందినవారు.వందే భారత్ రైళ్లు వేగవంతమైన ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి,వివిధ విభాగాల మధ్య ప్రయాణ సమయాన్ని భారీ తేడాతో తగ్గించాయి. ప్రవేశపెట్టిన తేదీ నుండి మొత్తం 7.16 లక్షల మంది ప్రయాణికులు ఇప్పటివరకు దక్షిణ మధ్య రైల్వే పరిధిలో ఐదు వందే భారత్ రైళ్ల సేవలను అందిస్తున్నారు.ఈ సందర్భంగా దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ మాట్లాడుతూ సౌకర్యవంతమైన రైలు ప్రయాణ అనుభవంతో పాటు వేగం,తగ్గిన ప్రయాణ సమయం కారణంగా వందేభారత్ రైళ్లు యువకులు, శ్రామిక వర్గాలకు ఇష్టమైన రవాణా మార్గంగా మారాయన్నారు. ప్రయాణ అనుభవాన్ని మెరుగుపరచడానికి రైలు ప్రయాణాన్ని మరింత చిరస్మరణీయంగా,సౌకర్యవంతంగా చేయడానికి భారతీయ రైల్వేల నిబద్ధతకు వందే భారత్ రైళ్లు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. వందే భారత్ రైళ్ల సేవలను మరింత మంది రైలు వినియోగదారులు వినియోగించుకోవాలని, విలాసవంతమైన, ప్రపంచ స్థాయి సౌకర్యాన్ని అనుభవించాలని కోరారు.

శ్రీ మహిషాసుర మర్దని దేవి, శ్రీ రాజరాజేశ్వరి దేవిలుగా దర్శనమిచ్చిన శ్రీ మహాలక్ష్మి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): దసరా శరన్నవరాత్రుల సందర్భంగా స్థానిక చిట్టి నగర్ లోని శ్రీ మహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో అమ్మవారు దసరా ఉత్సవాల తొమ్మిదవ రోజైన సోమవారం ఉదయం శ్రీ మహిషాసుర మర్దిని దేవిగా మధ్యాహ్నం నుంచి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజాము నుంచే దేవస్థానం భక్తులతో కిటకిటలాడింది. అమ్మవారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి. పురందేశ్వరి, సిబిఐ మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ తదితరులు అమ్మవారిని దర్శించుకోగా వారిని ఆలయ కమిటీ సముచిత రీతిన సత్కరించడం జరిగింది. అదే రోజు సాయంత్రం జరిగిన ఊరేగింపును సిబిఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ నగరాల సీతారామస్వామి శ్రీ మహాలక్ష్మి అమ్మవార్ల దేవస్థానం కమిటీ అధ్యక్షులు లింగిపిల్లి అప్పారావు,కార్యదర్శి మరుపిళ్ళ హనుమంతరావు, కోశాధికారి పిళ్ళా శ్రీనివాసరావు, గౌరవ అధ్యక్షులు బెవర సూర్యనారాయణ మాట్లాడుతూ దసరా ఉత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారని చెప్పారు. దేవస్థానం ప్రాంగణంలోనీ కళావేదికపై నిత్యం సాయంత్రం వేళల్లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు భక్తుల నుండి చక్కటి ఆదరణ లభించిందని చెప్పారు. ఈనెల 25వ తేదీ మధ్యాహ్నం దేవస్థానం ప్రాంగణంలో వేలాది మంది భక్తులకు అన్నసంతర్పణకు ఏర్పాట్లు చేశామని చెప్పారు. దసరా ఉత్సవాల కార్యక్రమంలో దేవస్థానం పాలక మండలి ఉపాధ్యక్షులు మరుపిళ్ళ సత్యనారాయణ, బెవర శ్రీనివాసరావు, సహాయ కార్యదర్శులు పొట్నూరి దుర్గాప్రసాద్, శీరం వెంకట్రావు,ఆర్గనైజింగ్ సెక్రటరీ కొరగంజి భాస్కరరావు ,కార్యవర్గ సభ్యులు పోతిన బేసికంటేశ్వరుడు, మజ్జి ఈశ్వరరావు, మజ్జి శ్రీనివాసరావు, కామందుల నరసింహారావు , భోగవల్లి శ్రీధర్ ,పోతిన వెంకట ధర్మారావు, బంక హనుమంతరావు , బెవర సాయి సుధాకర్, పణుకు రమ, పిళ్ళా విజయ్ కుమార్, తమ్మిన సూర్యకుమారి, గూడేల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'యూత్ క్యాంప్ జాబ్ మేళా'

విశాలాంధ్ర- కంచికచర్ల: కంచికచర్ల పట్టణంలోని సీఎం చర్చ్ గ్రౌండ్లో యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ అండ్ యేక్ వారు సంయుక్తంగా నిర్వహించిన యూత్ క్యాంప్ జాబ్ మేళా ను మంగళవారం వీరులపాడు మండల జడ్పిటిసి అమర్లపూడి కీర్తి సౌజన్య ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ క్యాంపు నందు యువతి యువకులకు అనేక రకాలైనటువంటి ప్రోగ్రామ్స్ నిర్వహించడం జరిగింది దీనిలో భాగంగా మైండ్ ఎడ్యుకేషన్ రిక్రియేషన్ మరియు కెరియర్ గైడెన్స్ తో పాటుగా 1000కి పైగా వేకెన్సీ తో కూడిన మెగా జాబు మేళ నిర్వహించడం జరిగింది. దీనిలో 500 మందికి పైగా కంచికచర్ల మరియు వీరులపాడు ఇబ్రహీంపట్నం మండలాల నుంచి విద్యార్థినీ విద్యార్థులు యువతీ యువకులు హాజరవ్వడం జరిగింది. అదేవిధంగా జాబ్ మేళాలో పాల్గొన్న నిరుద్యోగ యువతకు ప్రైవేటు సంస్థలలో చాలామందికి ఉద్యోగ నియమాకాలు ఇవ్వడం జరిగింది కార్యక్రమానికి యువతీ యువకుల నుంచి చాలా గొప్ప స్పందన కనబడింది ప్రతి కార్యక్రమంలో యువతీ యువకులు చాలా ఉత్సాహం గా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన అమర్లపూడి జోషి ఏపీ సీఎం సి ఎస్ ఓ, ఐజాక్ కిమ్ యేక్ చీఫ్ అడ్వైజర్ సౌత్ కొరియా,పిడి సుధీర్ కుమార్ (షెడ్ స్వచ్ఛంద సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్)పి ప్రసాద్.(డీజీఎం ఎయిర్టెల్ తెలంగాణ ఏపీ)అమర్లపూడి శేఖర్ (మేనేజింగ్ డైరెక్టర్ ఏపీ స్టేట్ క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్) బి దయానందం (ఎన్టీఆర్ జిల్లా క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్)ఈ కార్యక్రమం యాక్షన్ ఫర్ రూరల్ డెవలప్మెంట్ ఫౌండర్ ప్రెసిడెంట్ అయిన అమర్లపూడి కీర్తి సౌజన్య జడ్పిటిసి వీరులపాడు వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఇలాగే రేపు కూడా కొనసాగుతుందని మరియు జాబ్ మేళా కూడా కొనసాగుతుందని కనుక ఇంకా అనేక మంది యువతీ యువకులు పాల్గొని ఈ కార్యక్రమంలో మేలు పొందాలని కోరుకున్నారు.

టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): విజయదశమి పర్వదినాన్ని స్ఫూర్తిగా తీసుకుని దుష్ట శిక్షణ, శిష్ట రక్షణకు పోలీసులు కట్టుబడి ఉండాలని, శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేకుండా వ్యవహరించాలని విజయవాడ టూటౌన్ సీఐ సుబ్రమణ్యం అన్నారు. టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో భక్తిశ్రద్ధలతో ఆయుధ పూజ నిర్వహించారు. పోలీసులు విధి నిర్వహణలో వినియోగించే వివిధ రకాల ఆయుధాలతో పాటు వాహనాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు షరీఫ్,ప్రసన్న లక్ష్మీ, సిబ్బంది పాల్గొన్నారు.

కోడి పందేల స్థావరాలపై దాడులు

విశాలాంధ్ర-తాడేపల్లి: మహానాడులో కోడి పందేల స్థావరాలపై పోలీసుల మంగళవారం దాడులు నిర్వహించారు. కృష్ణానదీ తీర ప్రాంతంలో కోడి పందేలు నిర్వహిస్తున్నట్లు సమాచారం మేరకు ఎస్సై గిరిబాబు ఆధ్వర్యంలో దాడులు పోలీసుల దాడులు చేశారు. 66,000 నగదు స్వాధీనం చేసుకుని, పోలీసులు 5 గురిని అదుపులో తీసుకున్నారు. గేమింగ్ యాక్ట్, జంతు హింస నిరోధక చట్టం కింద కేసు నమోదు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పేకాట, కోడి పందేలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని సిఐ శేషగిరిరావు హెచ్చరించారు.

PUBLIC NOTICE

This is to inform the public at large that my client M/s VASAVI POWER SERVICES PVT LTD, represented by its Managing Director Sri Nallapu Kiran Kumar, Resident of Door No. 2-109, Near Old Sub-Registrar Office, Ibrahimpatnam-521456 filed W.P.24841 of 2023 before the Honourable High Court of Andhra Pradesh against the Sale Notice Dated: 12.09.2023 issued by the Authorized Officer, CANARA Bank, ARM Branch, 1st Floor, Governorpet, Vijayawada-520002 to conduct the auction for the 13 Properties on 25.10.2023 and the subject Writ Petition is pending before the Honourable High Court of Andhra Pradesh.

Therefore, the entire Public hereby intimated that participating in e-auction on 25.10.2023 is subjected to the protest in the case W.P. No. 24841 of 2023 which is pending before the Honourable High Court of Andhra Pradesh.

T. JEEVAN, Advocate,
Cell No. 9246632904
G.F-1, Door No. 53-2-22,
Sri Raja Rajeswari Residency, Beside R.T.C. Bus Complex, Rajaveedhi,
Maddilapalem, Visakhapatnam-530013.
e-mail: jeevanthandasa37@gmail.com